www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -119 సోమవారం 28 జూలై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# స్థానిక ఎన్నికలు.. బీసీరిజర్వేషన్లు

## నేటి మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ

ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర.. బిల్లులు కేంద్రం వద్ద..

ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించి నిర్ణయం?

కులగణన, రేషన్‌కార్డుల పంపిణీ, యూరియా నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష

కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక అందితే దానిపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చ

ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపే అవకాశం!





**హైదరాబాద్, జులై 27 ప్రజావినికిడి,** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ.. దీనికి ముడిపడి ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సోమవారం మంత్రివర్గ భేటీలో కీలక చర్చ జరగనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం–2018 సెక్షన్ 285(ఎ)ను సవరిస్తూ గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ రాజ్‌భవన్‌లోనే ఉంది. అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ బిల్లులపై ఏ నిర్ణయమూ వెలువడలేదు. మరోవైపు రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టు ఇచ్చిన గడువు పూర్తయింది. ఏడాదిన్నరకు పైగా స్థానిక ఎన్నికలు జరగక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. వీటన్నింటి నేపథ్యంలో ఎలా ముందుకెళ్లాలనే దానిపై మంత్రివర్గం చర్చించనున్నట్టు తెలిసింది. మిగతా2లో...

# కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి..



**న్యూ ఢిల్లీ,, జులై 27 ప్రజావినికిడి,** ప్రధాని నరేంద్ర మోదీ నెలవారీ కార్యక్రమం 'మన్ కీ బాత్' 124 ఎసిసోడ్‌లో జాతినుద్దేశించి మాట్లాడారు. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని మోదీ పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన మిగతా2లో...

# ఎన్ఆర్ఐలే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు



చంద్రబాబుపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వసనీయతే ఆంధ్రప్రదేశ్‌కు అతిపెద్ద పెట్టుబడి: సింగపూర్ లో నారా లోకేశ్

సింగపూర్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు, లోకేశ్

తెలుగు డయాస్పొరాతో లోకేశ్ సమావేశం

సింగపూర్ **జులై 27 ప్రజావినికిడి,** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) కీలక పాత్ర పోషించాలని, వారే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతా2లో...

# ప్రభుత్వం నడపడానికి దమ్ముండాలి



## తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది: కెటిఆర్

**భూపాలపల్లి,, జులై 27 ప్రజావినికిడి,** భూపాలపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశం లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన సభలో మాట్లాడిన కేటీఆర్, రైతులకు ఎంతో మేలు చేసిన కేసీఆర్ హయాంలో రూ.70 వేల కోట్ల మేర రైతుబంధు సాయం అందించామన్నారు. కానీ ఇప్పుడు ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు వర్తిస్తోందని ఆయన ఆరోపించారు.తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ కొనసాగుతుందని కేటీఆర్ మిగతా2లో...

# కాంగోలో చర్చి ప్రాంగణంలో దాడి..

- 21 మంది మృతి



**కాంగో, , జులై 27 ప్రజావినికిడి,** :తూర్పు కాంగోలో దారుణం చోటు చేసుకుంది. ఇస్లామిక్ స్టేట్ ప్రేరేపిత తిరుగుబాటుదారులు కొమండలోని క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు ఇళ్లు, దుకాణాలను తిరుగుబాటుదారులు తగలబెట్టారు. తెల్లవారు ఝామున 1 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ దాడికి పాల్పడింది అల్లైడ్ డెమెక్రాటిక్ ఫోర్స్‌కు మిగతా2లో...

# కలాం ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకం..

- మిస్సైల్ మ్యాన్‌కు మోదీ నివాళి..!



2లో

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జర్నలిస్ట్ రానా అయ్యూబ్..

**హైదరాబాద్,, జులై 27 ప్రజావినికిడి,** : ప్రముఖ దర్యాప్తు జర్నలిస్ట్, రచయిత రానా అయ్యూబ్ నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. భారతదేశం సంబంధించిన రాజకీయ, సామాజిక అంశాలపై రాసే తన తదుపరి పుస్తకానికి సంబంధించిన సమాచారం సేకరణలో భాగంగా ఈ సమావేశం జరిగినట్లు సమాచారం.వాషింగ్టన్ పోస్ట్ అభిప్రాయ మిగతా2లో...



# సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

- విధులు, బాధ్యతలను నిర్వర్తిం చకుండా హక్కులను అనుభవిం చలేరు
- 'హెచ్ ఎన్ ఎస్ చికిత్సాలయ్' ప్రారంభోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




**హైదరాబాద్,, జులై 27 ప్రజావినికిడి,** సమాజాన్ని అభివృద్ధి చేయడం సమా జంలోని ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గ వర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అం దులో భాగంగా వివిధ వర్గాల సం ఘాలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు ఎ వరి శక్తి మేరకు వారు సేవా కార్యక్ర మాలను కొనసాగించా లన్నారు. హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్. ఎ న్.ఎస్ ) వారి సభ్యులతో పాటు మిగతా2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# స్థానిక ఎన్నికలు.. బీసీ రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్ల విషయంలో జాప్యం జరుగుతుండటంతో.. ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక నిర్ణయమేదైనా తీసుకునే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇక కులగణనపై అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వతంత్ర నిపుణుల కమిటీ.. ఇటీవలే ప్రభుత్వానికి నివేదిక అందించింది. దీనిపై మంత్రివర్గ భేటీలో చర్చించి.. నివేదికలోని వివరాలను వెల్లడించే అవకాశం ఉందని తెలిసింది. ఈ అధ్యయనంలో వెల్లడైన వివరాలు, కులాల వారీగా ఇచ్చిన ర్యాంకులను బట్టి ఏయే చర్యలు తీసుకోవాలనేదానిపైనా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. పలు ప్రభుత్వ శాఖల్లో కొన్ని పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉందని తెలిసింది.



ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందని, తగినంత సరఫరా చేయడం లేదని ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తున్నాయి. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అవసరానికి తగిన మేర యూరియా ఇవ్వడంలేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ క్రమంలో అసలు రాష్ట్రానికి ఖరీఫ్, యాసంగి సీజన్లలో ఎంతెంత యూరియా అవసరం? ప్రస్తుత ఖరీఫ్‌కు కేంద్రం ఎంత కేటాయించింది? ఇప్పటివరకు ఎంత సరఫరా చేసింది? యూరియా నిల్వల విషయంలో తీసుకోవాల్సిన చర్యలేమిటన్న అంశాలపై మంత్రివర్గం సమీక్షించనున్నట్టు సమాచారం. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, సీతారామ ప్రాజెక్టు సవరించిన అంచనాలపై చర్చించనున్నట్టు తెలిసింది.

ఇక కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోసం ఏర్పాటైన పీసీ ఘోష్ కమిటీ.. ప్రభుత్వానికి నివేదిక అందజేసే అవకాశం ఉందని సమాచారం. మంత్రివర్గ భేటీకి ముందే నివేదిక అందితే దానిపైనా లోతుగా చర్చించనున్నట్టు తెలిసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వానలు, జలాశయాల్లో నీటి నిల్వ, కొత్త రేషన్‌కార్డులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అనుసంధానం, మైనింగ్ శాఖలో కీలకమైన సీనరేజీ చార్జీల్లో పలు మార్పులు, అధునాతన గోశాలల నిర్మాణంపై మంత్రివర్గంలో సమీక్షించనున్నారు. పటాన్‌చెరు సిగాచి పరిశ్రమ ప్రమాదంపై విచారణ కమిటీ తాజాగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని, దానిపై చర్చించే అవకాశం ఉందని తెలిసింది

# జన్మభూమి కోసం నిలవండి

"ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటన తొలిరోజున ఏపీఎన్ఆర్ టీ భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగపూర్ తో పాటు, పొరుగున్న మరో ఐదు దేశాల నుంచి తెలుగు ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరంగా ప్రసంగించారు. "సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం... గౌరవం. నీతి, నిజాయతీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళతారు. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది.

నేను అడిగిన వెంటనే ఉచితంగా అమరావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్ లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సింగపూర్ ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది... రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండును సింగపూర్ లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను. మన రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా... తెలుగు వాళ్లే చేశారంటారు. ఆ అభిప్రాయాన్ని... సింగపూర్ ప్రభుత్వంలో, సింగపూర్ కంపెనీల్లో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాను. సింగపూర్ కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నానని వారికి చెబుతున్నాను.

సింగపూర్ ప్రభుత్వం మళ్లీ సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చు. జరిగిన వాస్తవాలను మాత్రం వారికి తెలియచేస్తాను. 2019లో కూడా మన ప్రభుత్వమే కొనసాగి ఉంటే.. అమరావతి సింగపూర్ స్థాయికి చేరేది. కానీ 2019 ఎన్నికల్లో గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత నా మీదే కాదు... మీ మీద కూడా ఉంది" అని చంద్రబాబు భావోద్వేగంగా స్పందించారు.

**పెట్టుబడులతో రండి**

"గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం.



సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. ఏపీలో 20 పోర్టులు వస్తాయి.. 15-20 ఎయిర్ పోర్టులకు అవకాశం ఉంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పీ4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు నో పావర్టీ మిషన్ ప్రారంభించాను. మీ మీ గ్రామాల్లోని పేదలను దత్తత తీసుకోండి. విదేశాల్లో స్థిరపడిన తెలుగు వాళ్లు.. పీ4లో భాగస్వాములుగా ఉంటే.. నాకు అంతకు మించిన ఆనందం వేరొకటి ఉండదు.

# ఎన్ఆర్ఐలే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు

(మొదటి పేజీ తరువాయి)

సింగపూర్‌లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చంద్రబాబుపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వసనీయతే ఆంధ్రప్రదేశ్‌కు అతిపెద్ద పెట్టుబడి అని లోకేశ్ ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐలు) కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిలో సింగపూర్ నుండే అధిక శాతం వస్తున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి మొత్తం 81.04 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వస్తే, అందులో సింగపూర్ నుండి దాదాపు 14.94




బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని, ఇది మొత్తం ఎఫ్‌డీఐలలో 19 శాతం అని ఆయన వెల్లడించారు. ఈ పెట్టుబడుల్లో అధికశాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తే, రాష్ట్రం మరో సింగపూర్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రవాస భారతీయులను 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్' (అత్యంత విశ్వసనీయ భారతీయులు-ఎంఆర్ఐ) అని అభివర్ణించారు. సింగపూర్‌లోని తెలుగువారి ఉత్సాహం అద్భుతమని, విమానాశ్రయంలో దిగినప్పటి నుంచి తెలుగు ప్రవాసుల సమావేశం వరకు ఎక్కడ చూసినా తెలుగువారే కనిపించారని, సింగపూర్‌లో ఉన్నానా లేక సింహాచలంలో ఉన్నానా అన్నంత సందేహం కలిగిందని లోకేశ్ చమత్కరించారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా తెలుగువారి ఆధిపత్యం కనిపిస్తోందని, సింగపూర్‌ను శాసించేది కూడా తెలుగువారేనని ఆయన అన్నారు. లీ క్వాన్ యూ తనకు ఆదర్శవంతమైన నాయకుల్లో ఒకరని, ఆయన సింగపూర్‌ను గ్లోబల్ ఎకనామిక్ పవర్‌హౌస్‌గా మార్చారని గుర్తు చేసుకున్నారు.

# కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి..

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్‌సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి ప్రధాని మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత ఈ సంఖ్య రెట్టింపయ్యిందని చెప్పారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామ న్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచన లను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు.ముంబయిలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగునుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు. యునెస్కో 12 మరాఠా కోటలను ప్రపంచవారసత్వ స్థలాలుగా గుర్తించిందని.. ఇందులో 11 మహారాష్ట్రలో, ఒకటి తమిళనాడులో ఉన్నాయన్నారు. సల్హేర్ కోటలో మొఘలులు ఓడిపోయారని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ శివనేరిలో జన్మించారన్నారు. ఖందేరిలో సముద్రం మధ్యలో ఒక కోట ఉందని.. శత్రువు ఆయనను ఆపాలని కోరుకున్నా.. శివాజీ మహారాజ్ అసాధ్యాన్ని సాధ్యం చేశాడని తెలిపారు. ప్రతాప్‌గఢ్ కోటలో అఫ్జల్ ఖాన్ ఓడిపోగా.. విజయదుర్గ్‌లో రహస్య సొరంగాలున్నాయని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ దూరదృష్టికి ఈ కోట సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. తాను రాయ్‌గఢ్ సందర్శించిన సమయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ముందు నమస్కరించే అవకాశం తనకు లభించిందని తెలిపారు.

# సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు కనీస చార్జీలతో వైద్య సేవ లందించడం అభినందనీయమ న్నారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సిక్ విలేజ్ లో హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్ ఎన్.ఎస్) ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్'ను గ వర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పార్లమెంట్ సభ్యు లు ఈటల రాజేందర్, హెచ్. ఎన్.ఎ స్ అధ్యక్షులు పదమ్ జైన్, సలహా దారులు రామ్ గోయల్, హెచ్. ఎన్ ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పు రుషోత్తం అగర్వాల్, సికింద్రాబాద్ కంటోన్ బోర్డ్ సభ్యురాలు బి.నర్మద మల్లిఖార్జున్ తదితరులు ప్రసంగించారు.సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్ర సంగిస్తూ సమాజం లేకుండా మ ను షుల మనుగడ అసాధ్యమని, స మాజం శక్తివంతంగా ఉంటేనే ప్ర జలు శక్తివంతంగా ఉంటారన్నారు. దేశ ప్రగతికి వైద్య సేవలు పునాది లాంటివని, కులం, మతం, ప్రాంతం, భాష అనే బేధాలు లేకుండా వైద్య సేవలు ప్రజలందరికీ అందాలన్నా రు. రాజ్యాంగం ప్రకారం ప్రజలందరి కీ హక్కులు, విధులు ఉంటాయని, కానీ సమాజంలోని కొంత మంది తాము నిర్వర్తించే విధులను విస్మ రి స్తూ హక్కులను మాత్రమే అడుగు తున్నారన్నారు.ప్రజలు సమాజంలో తమ విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హ క్కులను అనుభవించలేరని గవర్న ర్ స్పష్టం చేశారు. సమాజంలో అ త్యవసరమైన వైద్య సేవలను అం దించడంలో ప్రభుత్వ యంత్రాంగం తో పాటు హెచ్.ఎన్.ఎస్ చికిత్సాల య్ లాంటి స్వచ్ఛంధ సేవా సం స్థలు భాగస్వామ్యం కావడం అభి నందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, అందు కోసం రాజ్ భవన్ ద్వారాలు ఎల్ల ప్పుడూ తెరిచే ఉంటాయని గవ ర్నర్ చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చై ర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ మా ట్లాడుతూ చికిత్సాలయ్ హెచ్.ఎ న్.ఎస్ సొసైటీ సభ్యులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారికి కనీస చార్జీలతో వైద్య సేవలు, వైద్య పరీక్షలను అందించనున్నట్లు ప్రక టించారు. త్వరలోనే ఎం.ఆర్.ఐ తదితర ఆధునాతన వైద్య పరీక్ష లను కూడా ప్రజలకు అందుబా టులోకి తీసుకువస్తామని వెల్లడిం చారు. ప్రభుత్వం జారీచేసిన తెల్ల రేషన్ కార్డుదారులకు తమ చికిత్సా లయ్ ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపడతా మన్నారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సా లయ్ అధ్య క్షులు పురుషోత్తం అగర్వాల్ మా ట్లాడుతూ భవిష్యత్లో చికి త్సాల యె లో మరిన్ని వైద్య సేవలు అం దించేందుకు ప్రణాళికలు రూ పొం దిస్తున్నామన్నారు. హెచ్.ఎన్. ఎస్ ఆసుపత్రిలో నిర్వహించే వైద్య పరీ క్షలను కార్పొరేట్ ఆసుపత్రులు కూ డా గుర్తించి ధృవీకరించే విధంగా, వి విధ రకాల ఉద్యోగులకు ఉండే బీ మా కార్డుదారులకు కూడా అవసర మైన వైద్య సేవలు అందించేందుకు ఒప్పందాలను కుదుర్చుకోనున్నట్లు ఆయన చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ ప్రధాన కార్యదర్శి దీ పక్ బింద్రాజ్ ఉపాధ్యక్షులు సుశీల్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సం దీప్ మిట్టల్, కోశాధికారి నారాయ ణ్ చౌదరి, హర్యాణా సేవా సంఘం అధ్యక్షులు రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగోలో చర్చి ప్రాంగణంలో దాడి..

(మొదటి పేజీ తరువాయి)

చెందిన వారిగా గుర్తించారు."తిరుగుబాటుదారులు జరిపిన కాల్పుల్లో చర్చి లోపల, బయట కలిపి 21 మంది మరణించారు. మూడు దహనమైన మృతదేహాలను గుర్తించాము. పలు ఇళ్లు కూడా దహనమయ్యాయి. మిగిత మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతుంది" అని డియుడోన్నే దురాంతబో అనే కొమండ సివిల్ సొసైటీ కోఆర్డినేటర్ తెలిపారు. అయితే కాంగో ఆర్మీ మాత్రం మృతుల సంఖ్యను తక్కువగా వెల్లడించింది. చర్చి దగ్గర జరిగిన కాల్పుల్లో 10 మంది మృతి చెందారని లెఫ్టినెంట్ జూల్స్ న్గోంగో వెల్లడించారు.

# కలాం ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకం..

**● మిస్సైల్ మ్యాన్‌కు మోదీ నివాళి..!**

**జులై 27 ప్రజావినికిడి,** :భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలా వర్ధంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. కలాం గొప్ప శాస్త్రవేత్త, మార్గదర్శి, నిజమైన దేశభక్తుడని ప్రధాని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు ఇప్పటికీ దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తా యన్నారు. బలమైన, అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించడానికి దోహదపడేలా వారిని ప్రోత్సహిస్తాయన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ఆయనను స్ఫూర్తిదాయకమైన దార్శనికుడని, జాతి పట్ల ఆయన అంకితభావం ఆదర్శప్రాయమైందన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 2002 నుంచి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారు. రాజకీయ పార్టీలు, సాధారణ ప్రజల నుంచి అపారమైన గౌరవం పొందిన దేశాధ్యక్షుల్లో ఆయన ఒకరు. ఆయన సాధారణ జీవితాన్ని గడిపారు. శాస్త్రవేత్తగా ఆయన భారతదేశ రక్షణ పరిశోధన, మిస్సైల్ కార్యక్రమాలను కొత్త శిఖరాలను తీసుకెళ్లారు. డాక్టర్ కలాం ఆలోచనలను యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కలాం ఆలోచనలు, జీవిత తత్వశాస్త్రం దేశంలోని యువత మెరుగైన పౌరులుగా మార్చేందుకు, జాతి నిర్మాణంలో పాల్గొనేందుకు నిరంతరం ప్రేరణగా నిలుస్తాయన్నారు. 2020 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది కలాం కల అని, ఆ దిశగా ముందుకు సాగడం మన కర్తవ్యమని కూడా మోదీ అన్నారు. డాక్టర్ కలాం వర్ధంతి సందర్భంగా యావత్ దేశం ఆయనకు నివాళులర్పిస్తున్నది. 2015 జులై 27న షిల్లాంగ్‌లో ఉపన్యాసం చేస్తూ ఆయన ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# ప్రభుత్వం నడపడానికి దమ్ముండాలి

(మొదటి పేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కరోనా వంటి సంక్షోభం వచ్చినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎప్పుడూ ఆగలేదని గుర్తుచేశారు. ఇప్పటి కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని విమర్శించారు.ఒక్కో ఆధార్ కార్డు మీద ఒక్క యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని, ఓ మహిళపై రెండు బస్తాలు ఎక్కువ తీసుకుందన్న కారణంతో నాన్‌బెయిలబుల్ కేసు పెట్టారన్నారు. నల్లబెల్లి గ్రామానికి చెందిన ఆ మహిళ తన, భర్త, కొడుకు ఆధార్ కార్డులు చూపించి మూడు బస్తాలు తీసుకుందన్నందుకు అరెస్టు కావడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఏడాదికి రూ.20,000 కోట్ల బడ్జెట్ బీసీల సంక్షేమానికి కేటాయిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అలాగే 42 శాతం రిజర్వేషన్ల వాగ్దానం కూడా ఓ మోసమేనని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేయడం చేతకావడం లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. లంకె బిందెలు, గల్లా పెట్టెలు కాదు.. ప్రభుత్వాన్ని నడపడానికి దమ్ము ఉండాలని అన్నారు. చేతకాని వాళ్లు నడిపితే పరిపాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు పాలన సాగించాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జర్నలిస్ట్ రానా అయ్యూబ్..

(మొదటి పేజీ తరువాయి)

కాలమిస్టుగా పనిచేస్తున్న రాణా అయూబ్ తన మునుపటి పుస్తకం "గుజరాత్ ఫైల్స్: అనాటమీ ఆఫ్ ఎ కవర్-అప్"తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఆమె ప్రస్తుతం రాస్తున్న కొత్త పుస్తకంలో దేశ రాష్ట్రాల పాలన, ప్రజల సమస్యలు, రాజకీయ నాయకుల దృక్పథాలను లోతుగా పరిశీలించాలనే ఉద్దేశ్యంతో ఈ భేటీ జరిపినట్లు తులుస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 28 జూలై 2025

# కలిసి కదులుదాం..
# బలంగా పోరాడుదాం..

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య..

- సంఘంలో చేరిన 77 మంది షాద్ నగర్ జర్నలిస్టులు..
- సమస్యలపై పోరాడుతామని అగ్రనేతల హామీ..
- జర్నలిస్ట్ కేపీ పై ప్రశంసల జల్లు.. సీనియర్ జర్నలిస్టులకు సన్మానం..
- కొత్త పోరాటం మొదలైంది:రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్..
- జర్నలిస్టు వృత్తి చాలా పవిత్రమైనది.. లట్టుపల్లి మోహన్ రెడ్డి..
- కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన రంగారెడ్డి జిల్లా బ్యూరో ప్రతినిధులు..
- టిడబ్ల్యుఎఫ్ సభ్యత్వం తీసుకున్న షాద్ నగర్ మెజార్టీ సీనియర్ జర్నలిస్టులు
- కనివిని ఎరుగనీ రీతిలో టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ డివిజన్ సమావేశం..





















**ప్రజావినికిడి,(షాద్ నగర్):** జర్నలిస్టులమంతా కలిసి కదులుదాం.. సమస్యలపై బలమైన పోరాటాలు చేద్దాం.. జర్నలిస్టుల సమస్యలు తీర్చేందుకు కృషి చేద్దాం.. దీనికోసం ఎవరినైనా ఎదిరిద్దాం.. అని టిడబ్ల్యూజెఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని నాగులపల్లి గ్రామ శివారులో గల స్వదేశీ కంట్రీ సైడ్ రిసార్ట్స్ లో సంఘం సమావేశం ఆదివారం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో 77 మంది నియోజకవర్గానికి చెందిన వివిధ మీడియాలకు సంబంధించిన జర్నలిస్టులు ఆయన సమక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ సంఘంలో చేరారు. సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఆంధ్రజ్యోతి పిసి ఇంచార్జ్ టంగుటూరి సంజయ్ కుమార్, ఈనాడు ప్రతినిధి రంగనాథ్, వార్త ప్రతినిధి జర్నలిస్ట్ కేపి, సీయాసత్ ఉర్దూ ప్రతినిధి మన్సూర్, ఆంధ్రప్రభ ప్రతినిధి సారాపు రమేష్,టీ న్యూస్ చంద్రశేఖర్, రాజ్ న్యూస్ రాకేష్, జీ తెలుగు ఖాజాపాషా, ఆర్ టివి సాయినాథ్ రెడ్డి,బిఆర్కె న్యూస్ ప్రతినిధి మచ్చేందర్, ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, జగన్,జిల్లా కార్యదర్శి సైదులు,జాతీయ కౌన్సిల్ సభ్యులు,దేవేందర్, రఘుపతి రెడ్డి తదితరులకు బొకేలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులను రాష్ట్ర నాయకులు సత్కరించారు. పలువురు జర్నలిస్టులకు సభ్యత్వ పత్రాలు ఇచ్చి సంఘంలో చేర్చుకున్నారు.

## పోరాటం మొదలైంది..
### రాష్ట్ర అధ్యక్షుడు సోమన్న

గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎన్నో ఆశలు చూపి జర్నలిస్టులను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో పయనిస్తుందని అన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టుల పోరాటం మళ్ళీ మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. గతంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా సంఘాన్ని కేపీ విస్తృతం చేసేందుకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన వెళ్లిన తరువాత సంఘం కొంత బలహీన పడిందని,ఇప్పుడు మళ్లీ పుంజుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలు ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి అంటగాగుతూ జర్నలిస్టుల సమస్యలను పక్కకు తోస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు చాలా ఉన్నాయని జర్నలిస్టులు పెరుగుతున్నట్లే వారి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కానీ యూనియన్లు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సమస్య పైన రాష్ట్ర కమిటీ పిలుపుతో పోరాటాలు చేసి ముందడుగు వేయాలని అన్నారు. ప్రత్యక్ష పోరాటానికి తాము సిద్ధమవుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రతి చోట మహాసభలు ఏర్పాటు చేస్తున్నామని, మహాసభల తర్వాత పోరాటాలు విస్తృతం చేయాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కేపీ భావజాలానికి ఈ సంఘమే కరెక్ట్..
### -రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్

కవిగా,రచయితగా, కళాకారుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జర్నలిస్టు కేపీ భావజాలానికి టీయూడబ్ల్యూజె సరైన సంఘమని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్ అన్నారు. కేపీతో తాను కలిసి పనిచేశానని ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ముందుకు సాగామని ఆయన వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 నియోజకవర్గాలలో సంఘాన్ని విస్తృతం చేశామని స్పష్టం చేశారు. అక్రిడియేషన్, హెల్త్ కార్డులు, విద్య, ఇళ్ల స్థలాలు, ఇండ్ల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ జర్నలిస్టులు సంఘాలకు పునాదిరాళ్లనివాళ్లు గట్టిగా ఉంటేనే పోరాటం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ ఇచ్చేలా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలు పరిష్కరించడం మాత్రమే కాదు.. తమ సమస్యలను తాము పరిష్కరించుకోవాలని జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, వార్త బ్యూరో రఘుపతి,గణేష్, శ్రీనివాస్ చారి, చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

## జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైంది
### సీనియర్ జర్నలిస్టు ఎల్. మోహన్ రెడ్డి..

జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సభలో సభ్యత్వం తీసుకున్ననంతరం ఆయన మాట్లాడారు. ఏ పార్టీలకు రాజకీయాలకు సంబంధం లేకుండా యూనియన్లు ఉన్ననాడే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పవిత్రమైన ఈ వృత్తిలో కొనసాగే వారు ఈ వృత్తికి మచ్చ తేకుండా మంచి పేరు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. స్వతహాగా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఇది కేవలం ఎంతో ఆసక్తితో చేసే ఉద్యోగం అని దీనివల్ల ఆర్థికంగా ఆశించడం తగదని పేర్కొన్నారు. ఇతర పనులు చేసుకుంటూనే ఈ వృత్తిలో కొనసాగాలని దీనిపైనే ఆధారపడితే కుదరదని తెలిపారు. ఈ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న వారందరూ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని వృత్తి పరంగా ఎదురయ్యే ఆటంకాలను అధిగమించాలని ఆయన సూచించారు. జాగ్రత్తగా మసులుకోవలసిన అవసరం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ, ఫెడరేషన్ సంఘంలో ఉమ్మడి జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా ఆ తర్వాత రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉందని తిరిగి సొంత యూనియన్ కు రావడం ఆనందంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో.. భవాని వేణు గోపాల్, టంగుటూరి సంజయ్ కుమార్,సరపు రమేష్ కుమార్,స్థానిక అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి,నరేష్, మన్సూర్ అలీ ఖాన్, లక్కాకుల రమేష్, రాజేష్,బొబ్బిలి ప్రవీణ్,సురేష్, బాలు, రుక్కయ్య, యాదయ్య, మధు, రవి,మసలీయుద్దీన్, ప్రభాకర్,ఆనంద్, వహీద్,మల్లేష్, దిశ ఆర్కే విష్ణు, అశోక్, చక్రవర్తి,రమణ గౌడ్, లక్ష్మణ్, ఆంజనేయులు, రాజశేఖర్, నరేందర్, వెంకటేష్, లక్ష్మణ్, బండి గోపాల్, రవి కుమార్,వెంకటయ్య, హర్షద్,మూయిస్, కృష్ణ, సాయి,భైరవుని మహేష్, బూర్గుల రమేష్, రాజమౌళి రవీందర్ దర్శనం శంకర్,ఎస్పీబాలు, చందర్ రాజ్, దర్శనం శంకర్,శ్రీహరి రాజు, జగన్,సందీప్,అశోక్, మల్చలం రాము, ఇక్బాల్,ఆలుగొండ సీనయ్య,ప్రవీణ్, శ్రీకాంత్, ఆంజనేయులు, మాజీద్,చంద్రశేఖర్, అరుణ్ కుమార్, ధర్మపాల్ సింగ్, రాజేందర్,ఖాజా షబ్బీర్,బాలేశ్వర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



















# ఘనంగా బోనాల ఉత్సవాలు



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూలై27** నగరమంతా అమ్మవారి బోనాల ఉత్సవాలతో తెల్లవారుజాము నుండే ఆలయాలన్ని కిటకిటలాడుతున్నాయి.హయత్ నగర్ డివిజన్ గ్రీన్ వుడ్ కాలనిలో మడుగు పోచమ్మ అమ్మవారి దేవాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. పోచమ్మ అమ్మవారి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు.భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారి ఆశీస్సులు భక్తులందరికి కలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ అధ్యక్షుడు గణేష్ రెడ్డి అన్నారు.ఆలయ అభివృద్ధికి భక్తులందరూ సహకరించాలని కోరారు.

## అన్నార్ధుల ఆకలి తీరుస్తున్న రెడీ టు సర్వ్ ఫౌండేషన్..

## గాంధీ హాస్పిటల్ వద్ద అన్నదానం..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ అదేవిధంగా అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నాడు హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్ వద్ద 400 మందికి పైగా అన్నార్థుల ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎన్నో కష్ట నష్టాలను ఓర్చుకుంటూ ఈ అన్నదాన పుణ్య కార్యక్రమమును అలుపెరుగక నిర్వహిస్తున్న రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్ ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయ్ భాస్కర్,భాను, శ్రీదేవి,సతీష్ గౌడ్,చంద్రశేఖర్,రెడీ టు సర్వ్ ఫౌండేషన్ మెంబెర్స్ శివ చైతన్య, సైదులు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ మున్సిపాలిటీ టౌన్ కమిటీ ప్రకటన



ప్రజావినికిడి,(షాద్ నగర్):భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నాయకత్వంలో,షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కోరముని హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపాలిటీ టౌన్ కమిటీని ప్రకటించడం జరిగింది.ఈ కమిటీలో 2ప్రధాన కార్యదర్శులు, 4 ఉపాధ్యక్షులు, 4 సెక్రటరీలు 1కోశాధికారి,అదేవిధంగా కార్యవర్గ సభ్యులు మొత్తం 33 మంది నియమితులయ్యారు.ఈ సందర్భంగా హరి భూషణ్ పటేల్ మాట్లాడుతూ,పార్టీలో అహర్నిశలు సేవలు అందిస్తున్న ప్రతి కార్యకర్తకు గౌరవం కలగాలని,సమిష్టిగా కృషి చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.“నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్,ఇండివిజువల్ లాస్ట్” అనే సిద్ధాంతంతో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి మార్గాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత అందరి మీద ఉందని గుర్తు చేశారు.షాద్ నగర్ మున్సిపాలిటీ కొత్త కమిటీ ద్వారా పార్టీకి మరింత బలమైన కార్యకర్తల బృందం లభించిందని, ఈ నాయకత్వం ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

## బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ కు జరిగిన అవమానాన్ని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోనెల శ్రీనివాసు తీవ్రంగా ఖండించారు



**ప్రజావినికిడి,(మహబూబ్ నగర్):** జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముందే వేదిక దగ్గర ఎంపీ డీకే అరుణ సమక్షంలో ఆమె వర్గీయులు బిజెపి రాష్ట్ర కోశాధికారి,బహుజన బిడ్డ శాంతి కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసి అవమానించడం యావత్ తెలంగాణ బీసీ ప్రజల ను అవమానించడమే బిజెపిలో జరిగే అంతర్గత వ్యవహారాలను అంతర్గతంగానే పరిష్కరించుకోవాలి అలాకాకుండా కార్యకర్తల సభలో బహటంగానే ఒక బీసీ నేతను అవమానించడం ఎంపీ డీకే అరుణకు తగదు ఇక్కడ ఎంపిగా 4000 మెజార్టీతో గెలవడానికి బీసీలే ముఖ్య కారణం ఇది మర్చిపోవద్దని దీనిని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుంది క్షణమే మా బీసీ నేతకు క్షమాపణ చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది.

# పద్మావతి కాలనీలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం..

## పట్టించుకోని అధికారులు!

## ప్రమాదం జరిగితేనే అధికారులకు చలనం వస్తుందా..?.



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టణంలోని పద్మావతి కాలనీలో శివం డిజిటల్స్ సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోయి ప్రమాదకరంగా వంగిపోయిన దృశ్యం స్థానికులను భయాందోళనకు గురి చేస్తోంది.స్వల్పమైన గాలికే ఈ స్తంభం కూలిపోయే పరిస్థితి ఉన్నందున,ఇక్కడి ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోజువారీగా వాణిజ్య కార్యకలాపాలు, రవాణాతో పాటు నిత్యం భారీగా రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో చిన్న పిల్లలు కూడా స్కూల్‌కు ఇదే మార్గంగా వెళ్లడం గమనార్హం.తీవ్ర స్థాయిలో ప్రమాదం పొంచి ఉన్న పరిస్థితిని చూసి తల్లిదండ్రులు కలవరపడుతున్నారు.ప్రాణనష్టం జరిగిన తరువాతే అధికారులకు చలనం వస్తుందేమో అంటూ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పలు మార్లు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా, స్పందన లేకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని ఆ ప్రమాదకర స్తంభాన్ని తొలగించి,నూతనంగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తల్లికి నివాళిగా నిరుపేదలకు అన్నెపు ప్రభు అన్నదానం

### నీలమ్మ 9వ వర్ధంతి సందర్భంగా 2,000 మందికి భోజనం

### అన్నెపు ప్రభు సేవలను పొగిడిన సీపీఐ నేత పర్వతాలు





**ప్రజావినికిడి,(శంషాబాద్):**
తల్లి నీలమ్మ 9వ వర్ధంతి సందర్భంగా కుమారుడు అన్నెపు ప్రభు సోమవారం రోజు 2,000 మంది పేదలకు అన్నదానాన్ని నిర్వహించి నన్యమైన ఉదాహరణగా నిలిచారు. షాద్‌నగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నేత పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా పాల్గొని,అన్నదానానికి శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా పర్వతాలుమాట్లాడుతూ, వృద్ధాశ్రమాలు నిండిపోతున్న ఈ కాలంలో,తల్లిని జ్ఞాపకం చేసుకుంటూ సేవచేసే కొడుకు అరుదు.అన్నెపు ప్రభు ప్రతి సంవత్సరం అన్నదానం చేస్తుండటం ప్రశంసనీయం”అని తెలిపారు.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న అన్నెపు ప్రభు,కార్మికుల సంక్షేమంతో పాటు సామాజిక సేవలోనూ అంకితభావం కనబరుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.యాదగిరి, మండల కార్యదర్శులు నర్రగిరి నందిగామ,గడ్డం జంగయ్య,ఎస్. మల్లేష్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,కార్మికులు పాల్గొన్నారు.
సేవకార్యకర్తలుగాఎల్.అరుణ్,శ్రీనివాస్ చారి,నీరటి శ్రీనివాస్ ముదిరాజ్,దేవులపల్లి ఉదయ్ రాజ్,కావాలి మల్లేష్,శ్రీను నాయక్,పతేంగే ప్రశాంత్,సతీష్.కే శైలేందర్.జై మల్లేష్ తదితరులు.



## బోనం ఎత్తిన మహిళ.

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
వనస్థలిపురం వెంకటరమణ కాలనీ నందు బోనం ఎత్తిన మహిళ.

## బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ లలో పలు అమ్మ వర్లను దర్శించుకున్న కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని..ఆరోగ్యం అలాగే దీర్ఘాయువుతో సంతోషకరమైన అదేవిధంగా సంపన్నమైన జీవితాన్ని గడపడానికి జగదంబికా దేవి ఆశీస్సులు నిరంతరం ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి
ఆదివారం రోజు జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోనిసాహెబ్ నగర్ శ్రీశ్రీశ్రీ పోచమ్మ ఎల్లమ్మ దేవాలయం పద్మావతి కాలనీ బంగారు మైసమ్మ దేవాలయంశ్రీ శ్రీనివాస కాలనీ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంభవాని ఎంక్లేవ్ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయాలలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,బోనాల జాతర మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రావు,డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ కాలనీ దేవాలయ కమిటీ సభ్యులు,సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# కళ్ళులేని కబోదులు మీరా,మేమా?

**బిజెపికి బాధ్యత ఉంది కాబట్టే గ్రామాల అభివృద్ధి**

**ఎన్నికల్లో మీరిచ్చిన హామీలనే మీడియా ద్వారా గుర్తు చేస్తున్నాం,తిరగబడే రోజులు ముందున్నాయ్!**

**ప్రజా వ్యతిరేకతతోనే స్థానిక సంస్థలకు మంగళం..**

**42% బీసి రిజర్వేషన్లు బూటకం,కాంగ్రెస్ ఆడుతున్న నాటకం..**

**6 అబద్ధాలు,420 మోసాలుగా కాంగ్రెస్ పాలన..**

**కాంగ్రెస్ నాయకులు ప్రతివిమర్శలు మాని, ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో సమాధానం చెప్పాలి..**

**బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డిల మీడియా సమావేశం..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడం చేతకాక ప్రతిపక్ష నాయకులపై నోరు పారేసుకోవడం ఎంతవరకు సబభని బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు మంగన్న బలవంత రెడ్డి అన్నారు.ఎన్నికల్లో మీరు ఇచ్చిన మోసపు హామీలను మీకు గుర్తు చేస్తే మీడియాలో హల్చల్ అంటారా?. కామారెడ్డి బీసీ డిక్లరేషన్,చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్,వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్లలో పేర్కొన్న అంశాలు అమలు చేసి మాట్లాడాలని అన్నారు.ఈ క్రింది హామీలను ఎప్పుడు అమలు చేస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

గ్రామాలలో రుణమాఫీ కానీ రైతుల పరిస్థితి ఏంటి?

ఎన్నికల్లో ఎకరానికి ప్రతి సంవత్సరం 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి,12000 ఇవ్వడం మోసం కాదా?

500 కే సిలిండర్ వస్తుందా,సబ్సిడీ రియంబర్స్మెంట్ అవుతుందా?

కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఏది?

ఇందిరమ్మ ఇండ్లలో కేంద్రం వాటా లేదా?

విద్యార్థినులకు స్కూటీలు ఏవి?

మహాలక్ష్మి పథకంలో మహిళలకు 2500 రూపాయలు ఏవి?

వృద్ధులు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు ఎప్పుడు ఇస్తారు?

నిరుద్యోగ భృతి ? 4000 సంగతేంటి?

యువతకు 10 లక్షల వడ్డీ లేని రుణం ఎప్పుడు?

విద్యార్థులకు విద్యా భరోసా కార్డు 5 లక్షలు ఎప్పుడు?

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పది పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే 15000, డిగ్రీ పాస్ అయితే 25000, పీజీ విద్యార్థులకు లక్ష రూపాయలు,ఎమ్ఫిల్, పిహెచ్డి విద్యార్థులకు 500000 రూపాయలు ఎప్పుడు?

అమరుల కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 25 లక్షల రూపాయలు ఎప్పుడు ఇస్తారు?

అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 12 లక్షలు ఏవి?

ఫీజు రియంబర్స్మెంట్ 8 వేల కోట్ల రూపాయలు ఎప్పుడు విడుదల చేస్తారు?

గత రెండు నెలలుగా ఆసరా పెన్షన్లు రాక పెన్షన్దారులు పడుతున్న ఇబ్బందులు మీకు తెలుసా?

తీవ్రమైన ప్రజా వ్యతిరేకతతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా బీసీ రిజర్వేషన్ల పేరుతో మీరు ఆడుతున్న నాటకం కాదా?

కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరిచి దేశంలో వికసిత భారతే లక్ష్యంగా మోడీ పాలన ఏ విధంగా సాగుతుందో చూడాలని,సుస్థిరమైన సమర్థవంతమైన సుపరిపాలన దేశంలో కొనసాగుతుంది కాబట్టే ముచ్చటగా మూడోసారి దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీకి అధికారం కట్టబెట్టారని అన్నారు.11 సంవత్సరాలలో బిజెపి ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశాన్ని ఆర్థిక రంగంలో 11వ స్థానము నుండి 4 స్థానానికి చేర్చాయన్నారు.

గ్రామాలలో స్వచ్ఛభారత్ మిషన్ కింద టాయిలెట్ల నిర్మాణము,

పేద మహిళలకు ఉచితంగా ఉజ్వల యోజన కింద సిలిండర్ల పంపిణీ,

రేషన్ కార్డు ఉన్న ప్రతి మనిషికి ఐదు కిలోల ఉచిత రేషన్ 2029 వరకు,

గ్రామాలలో చేపడుతున్న చెత్త సేకరణ,డంపింగ్ యార్డ్,పల్లె ప్రకృతి వనం,రైతు వేదిక,సీసీ రోడ్లు,స్మశాన వాటికల నిర్మాణానికి నిధులు.

కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా 6000 రూపాయల రైతుల ఖాతాలలో జమ,

రైతులకు ఎరువుల సబ్సిడీ,

పంటలకు ప్రతి సంవత్సరం మద్దతు ధర పెంపు,

ఫసల్ బీమా యోజన,

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్లు

ఆయుష్మాన్ భారత్ ద్వారా 5 లక్షల ఆరోగ్య సంరక్షణ,

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన,సురక్ష బీమా యోజన కింద ప్రజలకు భీమా సౌకర్యము,

చిరు వ్యాపారులకు ముద్ర లోన్లు,

డిజిటల్ ఇండియా లో భాగంగా ప్రజలకు జన్ధన్ ఖాతాలు

బాలికల సంక్షేమమే ధ్యేయంగా బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన.

స్టార్ట్ అప్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎస్సీ,ఎస్టీ యువతను పారిశ్రామిక వేత్తలను చేయుటకు రెండు కోట్ల వరకు లోన్ సౌకర్యము.

గ్రామీణ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణం

వేగవంతమైన రైల్వేల అభివృద్ధి,రైల్వే స్టేషన్ల ఆధునీకరణఇలా చెప్పుకుంటూ పోతే రాయడానికి వీలు లేనన్ని పథకాలు ఈ దేశ హితం కోసం బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చింది. బీజేపీ ప్రభుత్వం చేసేదే చెబుతుంది,చెప్పిందే చేస్తుంది,అబద్ధపు హామీలను ఇవ్వదు, ప్రజలను మోసం చేయదు.తీవ్రమైన ప్రజా వ్యతిరేకతతో స్థానిక సంస్థల ఎన్నికలకు బయపడి గ్రామీణ పరిపాలనను నిర్వీర్యం చేసిన మీకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు బోయ అశోక్,బాల్ రెడ్డి,కోవూరు వెంకటరెడ్డి,మరాఠీ సురేష్ తదితరులు ఉన్నారు.

# విద్య వ్యవస్థ పై ఎందుకు చిన్న చూపు..?

**గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌కు కారణం ఎవరు..? -ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఏఐఎస్ఎఫ్ నేత ఆకాష్ నాయక్ ఆగ్రహం..**

**విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి..-పునర వృత్తం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నాగర్‌కర్నూల్ జిల్లాలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలలో అర్ధరాత్రి అకస్మాత్తుగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.మొదట 70 మందిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా,ఉదయం మరో 35 మందిని ఆసుపత్రికి చేర్చారు. మొత్తంగా 105 మందికిపైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో బాధపడుతున్నట్లు సమాచారం.ఈ ఘటనపై స్పందించిన అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.పేద విద్యార్థులపై చిన్నచూపు ఎందుకు? ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇవన్నీ జరుగుతున్నాయా? నాణ్యతలేని సరుకుల వల్లే ఫుడ్ పాయిజన్ వస్తోందా? అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గతంలోనూ పలు గురుకులాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేస్తూ..ప్రభుత్వం ఒక్కసారి కూడా తగిన చర్యలు తీసుకోలేదు. విద్యార్థుల



ప్రాణాలతో చెలగాటమాడుతూ, బాధ్యులైన సిబ్బందిని కాపాడడమే పనిగా పెట్టుకుంది అని తీవ్రస్థాయిలో విమర్శించారు.గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు అందరూ పేద,మధ్యతరగతి కుటుంబాలవారే.ఇంటి ఆర్థిక పరిస్థితుల వల్ల ప్రభుత్వ పాఠశాలలే వారికి ఒకే మార్గం. అలాంటి వారి ఆరోగ్యంతో, భవిష్యత్తుతో ప్రభుత్వమెలా ఆటలాడుతుంది? అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి...బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం కల్పించాలని,నాణ్యత ప్రమాణాలతో మౌలిక తదితర భోజన వసతులను కల్పించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి.అన్ని విద్యా సంస్థలలో పునరావలోకనం చేసి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా కోలుకునేంతవరకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని ఆకాష్ నాయక్ పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే తగిన గుణ పాఠం చెప్తామని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ హెచ్చరించారు.







# ఘనంగా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాగోల్ బోనాల పండుగ నేపథ్యంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పలు అమ్మవారి ఆలయాల సందర్శన

**నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..**



**ప్రజావినికిడి,(నాగోల్):**
ఆషాడ మాసంలో జరుపుకునే తెలంగాణ సంస్కృతి యొక్క బోనాల పండుగ సందర్భంగా నాగోల్ ప్రాంతంలో నిర్వహిస్తున్న బోనాల నేపథ్యంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఆహ్వానం మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విచ్చేసి నాగోల్ లో ఉన్న శ్రీ శ్రీ పోచమ్మ ఆలయంలో అమ్మవారిని వారు



దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరిసర ప్రాంత పలు కాలనీలు మహంకాళి దేవాలయంసాయినగర్ కాలనీ మైసమ్మ పోచమ్మ దేవాలయం అమ్మవారి ఆలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సుభిక్షంగా కురవాలని,ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అమ్మవారి కృప అందరి పై చల్లగా ఉండాలని కోరారు.

# కొండాపూర్ లో రేవ్ పార్టీ భగ్నం.. 11 మంది అరెస్ట్

హైదరాబాద్ **జులై 27 ప్రజావినికిడి,**
కొండాపూర్ లో రేవ్ పార్టీ కలకలం రేపింది. శనివారం రాత్రి ఎస్వీ నిలయం అపార్ట్ మెంట్ లో కొంతమంది రేవ్ పార్టీకి ఏర్పాట్లు చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎక్సైజ్



పోలీసులు దాడి చేసి పార్టీని భగ్నం చేశారు. పార్టీ నిర్వాహకులు సహా మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరంతా ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారేనని సమాచారం. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివం రాయుడు ఏపీ నుంచి సంపన్న యువకులను పిలిపించి వీకెండ్ లో రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.
అపార్ట్ మెంట్ లో సోదాలు నిర్వహించగా.. 2.080 కేజీల గంజాయి, 50 ఓజీ కుష్ గంజాయి, 11.57 గ్రాముల మ్యాజిక్ మష్రూమ్, 1.91 గ్రాముల డ్రగ్స్ లభించినట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో కింగ్ కెన్ షేర్ రాహుల్, ఆర్గనైజర్లు ప్రవీణ్ కుమార్ అలియాస్ మన్నే, అప్పికోట్ల అశోక్ కుమార్, సమ్మెల సాయికృష్ణ, హిట్ జోసఫ్, తోట కుమారస్వామి, అదపా యశ్వంత్, శ్రీదత్, నంద, సమతా, తేజ ఉన్నారు. మరో ముగ్గురు పరారయ్యారని, వారిపైనా కేసు నమోదు చేశామని అధికారులు తెలిపారు.

# జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు ప్రత్యేక చర్యలు..

## చెడు నడత కలిగిన షీట్ హోల్డర్స్ కు కౌన్సిలింగ్.




**నంద్యాల జులై 27 ప్రజావినికిడి,**
జిల్లాలో నేరాల నివారణకు, చెడు నడత కలిగిన వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, మరియు సమాజంలో శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ చర్యలలో భాగంగా,
జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే రౌడీలు, డీసీలు, కేడి, మరియు సస్పెక్ట్ షీట్ హోల్డర్స్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో వారికి సత్ప్రవర్తన మరియు చట్టపరమైన జీవన విధానాన్ని అవలంబించాలనే సందేశం అందజేశారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. మరలా మరలా నేరాలను పునరావృతం చేసే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. చెడు నడత కలిగిన వారి యొక్క ప్రవర్తనలో మార్పు వచ్చేలా చేయడమే కాకుండా, భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలను అందించాలని వారికి అవగాహన కల్పించారు. "ఇప్పటి వరకు నేర చరిత్ర గల వ్యక్తులు ఇకపై సమాజంలో మంచి పౌరులుగా మారాలని, న్యాయబద్ధమైన జీవన మార్గాన్ని అవలంబించాలని కోరారు. గతంలో చేసిన తప్పులను మరచి, భవిష్యత్తులో శాంతియుతంగా జీవించాలని సూచించారు. నిరంతరం పోలీసుల నిఘా కొనసాగించబడుతుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని." హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి తమ బాధ్యతలను వివరించి, నేర నిరోధానికి అవసరమైన చర్యలను వివరిస్తూ వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# శ్రీ ఉరుకుంద వీరన్న స్వామి ప్రత్యేక బస్సులు వేయించండి.



**డోన్ జులై 27 ప్రజావినికిడి,**
ఆదివారం రోజు డోన్ పట్టణంలోని ముక్తేశ్వర ఆలయంలో భక్తుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఆ సమావేశమునందు శ్రీ ఉరుకుంద వీరన్న స్వామి మరియు శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భక్తులందరూ సమావేశమయ్యి రెండు దేవస్థానాలకు శ్రావణమాసంలో స్వామివారి దర్శనానికి పోవాలంటే డైరెక్ట్ గా బస్సులు లేనందువలన చాలా భయ ప్రయాసలు పడాల్సి వస్తుందని కావున డోన్ ఆర్టీసీ డిఎం శ్రావణ సోమవారాలు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని భక్తులందరూ విజ్ఞప్తి చేయడం జరిగినది వారి విజ్ఞప్తి మేరకు నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు ఆర్టీసీ డోన్ డిఎం కి రిక్వెస్ట్ లెటర్ పెడతామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఈ నాగరాజు మాట్లాడుతూ శ్రీ ఉరకుంద ఈరన్న స్వామి దర్శనమునకు దేశ నలుమూలల నుండి లక్షలాదిమంది భక్తులు వస్తారని దేశంలో అన్ని ప్రాంతాల నుండి స్వామివారి సన్నిధికి బస్సులు నడుపుతున్నారని అదేవిధంగా డోన్ నుండి కూడా డోన్ ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ ఒక బస్సుని ఉరవకొండ వీరన్న స్వామికి వేయాలని అదేవిధంగా పాణ్యం దగ్గర కొత్తూరు సుబ్బరాయుడు స్వామి సన్నిధికి కూడా రాష్ట్రవ్యాప్తంగా భక్తులు వస్తారని రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుండి ఆర్టీసీ బస్సులను వేశారని అదేవిధంగా డోన్ నుండి కూడా ప్రత్యేక బస్సు వేయాలని డోన్ నుండి వీరన్న స్వామికి కొత్తూరు సుబ్రహ్మణ్య స్వామికి వేలాది మంది భక్తులు ఉన్నారని ఆ భక్తులందరి అభ్యర్థన మేరకు డోన్ డిఎం సోమవారం రోజు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నామని వెంటనే భక్తుల అభ్యర్థన మేరకు స్వామివారి దగ్గరకు చేరడానికి ప్రత్యేక బస్సులు వేయిస్తారని ఈ సందర్భంగా ప్రార్థించుచున్నాము. ఈ కార్యక్రమంలో ముక్తేశ్వరాలయ ప్రధాన అర్చకులు శ్రీ మల్లికార్జున స్వామి సామాజిక సంఘసంస్కర్త గోపాలయ్య వినియోగదారుల సంఘం నాయకులు మల్లంపల్లి నాగేంద్ర వెంకట్రాం పల్లె నాగ శేషయ్య మరియు స్వామివారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాతలే నిజమైన ప్రాణదాత హీరోలు.




**డోన్ జులై 27 ప్రజావినికిడి,**
రక్తదాతలే నిజమైన ప్రాణదాతలని, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఏంతో విలువైన ప్రాణాలు కాపాడే రక్తదాతలు మహోన్నతులని డోన్ టౌన్ సీఐ ఇంతియాజ్ బాషా అన్నారు. ఆదివారం నాడు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు స్ఫూర్తి సభ్యులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించి వారికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ రక్తదాన శిబిరలో 40 మంది రక్తదానం చేయగా, సీసంగుంతల గ్రామానికి చెందిన దివ్యాంగ యువకుడు ధనుంజయ యాదవ్, విజ్ఞాన్ స్కూల్ టీచర్ మంజుల అనే మహిళ వీరిద్దరు రక్తదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలవగా సీఐ ఇంతియాజ్ ప్రత్యేకంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలోస్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, గోవింద రెడ్డి, భాస్కర్, మోహన్ గౌడ్, మోహన్ రెడ్డి, చింతలయ్య, సీసంగుంతల రంగ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సింగపూర్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

**సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన తెలుగు ప్రజలు.**
**సంప్రదాయ నృత్యాలతో సీఎంను స్వాగతించిన చిన్నారులు, మహిళలు.**



**సింగపూర్, జులై 27 ప్రజావినికిడి,**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ చేరుకున్నారు. ఇవాల్టి నుంచి ఐదు రోజుల పాటు సీఎం సింగపూర్ లో పర్యటించనున్నారు. సింగపూర్ కు చేరుకున్న సీఎంకు స్థానిక తెలుగు ప్రజలు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి తాను బసచేసే హోటల్ కు చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రుల బృందానికి స్థానిక తెలుగు కుటుంబాలకు చెందిన వారు స్వాగతం పలికారు. సీఎంకు స్వాగతం పలికేందుకు సంప్రదాయ వస్త్రధారణలో తెలుగు కుటుంబాలకు చెందిన మహిళలు తరలి వచ్చారు.. హారతులు పట్టారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలతో స్వాగతించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఆయన బస చేస్తున్న హోటల్ ప్రాంగణంలో తెలుగు కుటుంబాల సందడి నెలకొంది. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 29 కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇవాళ మధ్యాహ్నం తెలుగు డయాస్పోరా సమావేశానికి ముఖ్యమంత్రి, మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ లు హాజరు కానున్నారు.

# సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ భాగోతంపై డీసీపీ రష్మి పెరుమాళ్ ప్రెస్ మీట్...

**ఓ మహిళకు సంతానం విషయంలో బట్టబయలైన ఆసుపత్రి భాగోతం**

**సికింద్రాబాద్ సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ డాక్టర్ నమ్రత అరెస్ట్**

**2021లోనే ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ముగిసిందన్న డీసీపీ**

**అయినప్పటికీ అక్రమంగా నిర్వహిస్తున్నారని వెల్లడి**



సికింద్రాబాదు **జులై 27 ప్రజావినికిడి,**
సికింద్రాబాదులోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో సంతానం కలగని దంపతులను మోసం చేసిన ఘటన కలకలం రేపుతోంది. ఈ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత సరోగసీ పేరుతో దంపతులను బురిడీ కొట్టించినట్లు డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఈ ఆసుపత్రికి సరైన అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె వెల్లడించారు. 2021లోనే ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల గడువు ముగిసినట్లు ఆమె తెలిపారు. అయితే, ఆసుపత్రిని మూసివేస్తున్నట్లు కోర్టుకు చెప్పి, అక్రమంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంపై కూడా నమోదై, విచారణ జరుగుతోందని డీసీపీ పేర్కొన్నారు. "కొంతకాలం కిందట, సంతానం కలగని దంపతులు సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌ను సంప్రదించగా, డాక్టర్ నమ్రత వారికి పలు పరీక్షలు నిర్వహించి ఐవీఎఫ్ సాధ్యం కాదని, సరోగసీ ద్వారా సంతానం పొందవచ్చని సూచించారు. దీనికి రూ.30 లక్షల ఖర్చు అవుతుందని, విశాఖకు చెందిన ఓ మహిళ సరోగసీకి అంగీకరించిందని చెప్పారు. దంపతుల నుంచి అండం, వీర్యం సేకరించి సరోగసీ చేస్తున్నట్లు నమ్మించారు. అయితే, విశాఖలోని ఓ గర్భిణిని సరోగసీ మదర్‌గా చూపించారు. కొన్నాళ్ల తర్వాత ఆ ఆసుపత్రిలో ఓ శిశువును దంపతులకు అప్పగించారు.
అనుమానం వచ్చిన దంపతులు డీఎన్ఏ పరీక్ష చేయించగా, ఆ శిశువు తమకు చెందినది కాదని తేలింది. నమ్రత అసలు సరోగసీ చేయకుండా, అస్సాంకు చెందిన ఓ మహిళ నుంచి రూ.90 వేలకు శిశువును కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. ఈ విషయంలో డాక్టర్ నమ్రతతో పాటు సెంటర్ సిబ్బంది కూడా సరైన నిపుణులు కాదని, నిబంధనలను ఉల్లంఘించారు. ఈ మోసంలో నమ్రత కుమారుడు జయంత్ కృష్ణ కూడా బాధితులను బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి" అని డీసీపీ వివరించారు.
ఈ ఘటనను డీసీపీ రష్మీ పెరుమాళ్ చైల్డ్ ట్రాఫికింగ్‌గా అభివర్ణించారు. ఈ కేసులో డాక్టర్ నమ్రత సహా 8 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆమె వెల్లడించారు.

# స్కూలు పిల్లల పాఠ్యాంశంగా 'ఆపరేషన్ సిందూర్'

**జులై 27 ప్రజావినికిడి,**




జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి అనంతరం భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. సరిహద్దులతోపాటు పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టింది. అర్ధరాత్రి పూట 23 నిమిషాల పాటు జరిగిన ఈ ఆపరేషన్ లో మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసినట్లు సైన్యం ప్రకటించింది. ఈ ఆపరేషన్ వివరాలను స్కూలు పిల్లలకు పాఠ్యాంశంగా బోధించాలని కేంద్రం నిర్ణయించింది. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గతంలోనే ప్రకటన చేశారు. తాజాగా ఈ విషయంపై నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్ సీఈఆర్టీ) స్పందించింది. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఆపరేషన్ సిందూర్ ను సిలబస్ లో చేర్చుతున్నట్లు తెలిపింది. పిల్లలకు జాతీయ భద్రత, సైనిక వ్యూహం, దౌత్యం ప్రాముఖ్యతను బోధించడమే ఈ నిర్ణయం వెనకున్న లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం ఎన్ సీఈఆర్టీ ప్రత్యేక మాడ్యూల్‌ను సిద్ధం చేస్తోంది. ఈ మాడ్యూల్‌ను రెండు భాగాలుగా విభజిస్తారు. ఒకటి 3- 8 తరగతుల విద్యార్థుల కోసం, మరొకటి 9 నుండి 12 తరగతుల విద్యార్థుల కోసం రూపొందిస్తారు. ఆదిత్య ఎల్1, చంద్రయాన్ అంతరిక్ష మిషన్లు, ఇటీవల శుభాన్షు శుక్లా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)'కు వెళ్లిన అంశాలను కొత్త సిలబస్‌లో చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు.




కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో నీటి ప్రవాహం పెరిగింది. తద్వారా సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తోంది. ఈ రెండు ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంకు 1,02,580 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 1,13,115 క్యూసెక్కులుగా నమోదైంది.
ఒక గేటు ద్వారా 26,698 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కులు విడుదల చేశారు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,102 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.
శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుతం 882 అడుగుల నీటిమట్టం ఉంది.
శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. ప్రస్తుతం ప్రాజెక్టులో 198.81 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. **జులై 27 ప్రజావినికిడి,**

# ప్రపంచ చాంపియన్‌షిప్ లెజెండ్స్ లీగ్‌లో భారత్‌కు రెండో ఓటమి





ప్రపంచ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో ఇండియా ఛాంపియన్స్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. ఆస్ట్రేలియా చాంపియన్స్-ఇండియా చాంపియన్స్ మధ్య శనివారం మ్యాచ్ జరిగింది. యువరాజ్ సింగ్ నేతృత్వంలోని జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. శిఖర్ ధావన్ 91 పరుగులు చేశాడు. భారత్ విధించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఆరు వికెట్ల కోల్పోయి 19.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. కల్లమ్ ఫెర్గూసన్ (70) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు దక్కింది. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో భారత్ ఆరో స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా జట్టు మూడో స్థానంలో ఉంది. మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఐదు పాయింట్లు ఉన్నాయి. భారత్ వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమిపాలైంది. భారత్-పాక్ మ్యాచ్ రద్దు కావడంతో భారత్ ఖాతాలో ఒకే ఒక పాయింట్ ఉన్నది. పాక్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకున్న విసయం తెలిసిందే. ఇంతకుముందు మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై ఓటమిపాలైంది. ఈ నెల 27న ఇంగ్లండ్‌తో, జూలై 29న వెస్టిండీస్‌తో భారత్ మ్యాచులు ఆడనున్నదిభారత్ ఇన్నింగ్స్ ఇలాఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత చాంపియన్స్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. ఉతప్ప, ధావన్ తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఉతప్ప 21 బంతుల్లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 37 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన అంబటి రాయుడు మరోసారి ఖాతా తెరవకుండానే అవుట్ అయ్యాడు. దక్షిణాఫ్రికాపై సైతం డకౌట్ అయిన విషయం తెలిసిందే. ఇక సురేశ్ రైనా 11 బంతుల్లో 11 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్ మూడు పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ధావన్, యూసుఫ్ పఠాన్ ఐదవ వికెట్‌కు 100 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ధావన్ 60 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 91 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. యూసుఫ్ పఠాన్ 23 బంతుల్లో మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 52 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఆస్ట్రేలియా తరఫున డేనియల్ క్రిస్టియన్ రెండు వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ బ్రెట్ లీ, డార్సీ షార్ట్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ఇలా. 204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు 65 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. షాన్ మార్ష్ 11 పరుగులు చేసి ఔటయ్యాడు. క్రిస్ లిన్ 10 బంతుల్లో ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 25 పరుగులు చేశాడు. డార్సీ షార్ట్ 15 బంతుల్లో మూడు ఫోర్లతో 20 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. బెక్ డంక్ ఖాతా తెరువకుండానే అవుట్ అయ్యాడు. 5వ వికెట్‌కు ఫెర్గూసన్‌తో కలిసి క్రిస్టియన్ 90 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. క్రిస్టియన్ 28 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. బెన్ కటింగ్ ఆరు బంతుల్లో 15 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ఫెర్గూసన్, రాబ్ క్వినీతో కలిసి ఆస్ట్రేలియా జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఫెర్గూసన్ 38 బంతుల్లో ఐదు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 70 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. క్వినీ ఎనిమిది బంతుల్లో 16 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. భారతదేశం తరఫున పియూష్ చావ్లా మూడు వికెట్లు పడగొట్టగా, హర్భజన్ సింగ్ రెండు వికెట్లు తీశాడు. వినయ్ కుమార్ ఒక వికెట్ దక్కింది. వెస్టిండిస్‌పై పాక్ విజయం మరో మ్యాచ్‌లో వెస్టిండిస్‌పై పాకిస్తాన్ విజయం సాధించింది. వెస్టిండీస్ ఛాంపియన్స్‌ను 49 పరుగుల తేడాతో ఓడించింది. ఇది ఆ జట్టుకు హ్యాట్రిక్ విజయం. ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా ఛాంపియన్స్‌ను ఓడించారు. పాకిస్తాన్ తదుపరి మ్యాచ్ జూలై 29న ఆస్ట్రేలియాతో జరగనుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 200 పరుగులు చేసింది. కమ్రాన్ అక్మల్ 62 బంతుల్లో 13 ఫోర్లు, ఐదు సిక్సర్ల సహాయంతో 113 పరుగులు చేశాడు. వెస్టిండీస్ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 151 పరుగులు మాత్రమే చేయగలిగింది. రమ్మాన్ రయీస్ మూడు వికెట్లు పడగొట్టగా.. సోహైల్ తన్వీర్, అమీర్ యామిన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో పాకిస్తాన్ నాలుగు మ్యాచ్‌లలో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నది. నాలుగు మ్యాచుల్లో మూడు విజయాలు, ఒక డ్రాతో ఏడు పాయింట్లు ఉన్నది. ఇదిలా ఉండగా క్రిస్ గేల్ నేతృత్వంలోని వెస్టిండీస్ జట్టు నాలుగు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, రెండు ఓటములతో నాలుగో స్థానంలో ఉన్నది.

# ఐదోరోజు రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడు



ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో ఐదోరోజు రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడని భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ వెల్లడించాడు. తొలి ఇన్నింగ్స్‌లో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్‌ను రివర్స్ స్వీప్ చేయడానికి ప్రయత్నించిన సమయంలో పంత్ పాదానికి గాయమైంది. బంతి లోపలి అంచుకు వెళ్లి షూ ముందు భాగంలో తాకింది. తీవ్రమైన నొప్పితో బాధపడ్డ పంత్ ఆ తర్వాత ఫిజియోను సంప్రదించాడు. చివరకు మైదానాన్ని వీడాడు. కుడి పాదం వాచిపోయి రక్తస్రావమైంది. స్కానింగ్‌లో ఫ్రాక్చర్ ఉన్నట్లు తేలింది. ఆరువారాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో ఫ్రాక్చర్ ఉన్నా పంత్ బ్యాటింగ్‌కు వచ్చి హాఫ్ సెంచరీ చేశాడు. అయితే, బొనటవేలు గాయానికి చికిత్స తీసుకునే ముందు మ్యాచ్ ఫలితం వరకు వేచి ఉండాలని నిర్ణయించుకున్నట్లు సితాన్షు కొటక్ తెలిపాడు. ఇంగ్లండ్ విధించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా సున్నా స్కోర్‌కే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. ఈ జోడీని బ్యాటింగ్ కోచ్ ప్రశంసించాడు. బ్యాటింగ్ చేసిన విధానం చాలా అద్భుతంగా ఉందని చెప్పుకొచ్చాడు. రాహుల్ సిరీస్ అంతటా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని తెలిపాడు. సునీల్ గవాస్కర్ (542 పరుగులు) రికార్డు చేరువయ్యాడు. 1979లో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ (508) పరుగులు చేసిన రెండో ఆసియా ఓపెనర్‌గా రాహుల్ నిలిచాడు. బ్యాటింగ్ సమయంలో జో రూట్ వేసిన గుడ్‌లెన్త్ డెలివరీ మోకాలికి తగలడంతో రాహుల్ నొప్పితో తడబడ్డాడు. కానీ, ఫిజియోని అనుమతించలేదు. అది అంపైర్ నిర్ణయం కాదని.. ఆటగాడికి గాయమైనప్పుడు అంపైర్ ఫిజియోను ఆపలేదని.. కానీ రాహుల్ కోరుకోకపోవచ్చని సుధాన్షు పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా.. నాలుగో టెస్ట్ నాలుగో రోజు టీమిండియా కష్టాల్లో ఉన్నది. రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు కోల్పోయిన కష్టాల్లో పడ్డ భారత్‌ను కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్ జోడీ ఆదుకుంది. అజేయంగా 174 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 174 పరుగులు చేసింది. ఇంకా ఇంగ్లండ్ కంటే టీమిండియా 137 పరుగులు వెనుకబడి ఉన్నది. ఐదో రోజు ఈ జోడీ ఎంత వరకు నిలబడుతుందో వేచి చూడాల్సిందే. బ్యాట్స్‌మెన్ రాణిస్తేనే ఈ మ్యాచ్‌ను టీమిండియా డ్రా చేసే అవకాశం ఉంటుంది. గాయపడ్డ పంత్ సైతం ఉండడం జట్టుకు కలిసిరానున్నది.

# సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్

## భారత్, పాక్ పోరు 14న




**ఢిల్లీ**: క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా వేచిచూస్తున్న ఆసియా కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించన న్నట్టు ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ తన సోషల్ మీడియా పోస్ట్‌లో అధికారికంగా వెల్లడించారు. పురుషుల ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ నుంచి వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ విషయాన్ని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్ మొహిసిన్ నఖ్వీ శనివారం వెల్లడించాడు. ప్రధాన ప్రత్యర్థులు..పూర్తి షెడ్యూల్‌ను ఏసీసీ 'ఎక్స్' ఖాతాలో ప్రకటించారు. 17 వ ఎడిషన్‌గా జరుగబోయే ఈ టోర్నీలో భారత్ తమ తొలి పోరును సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టైటిల్ వేటను ఆరంభించనుంది. 14న భారత్, పాక్ తలపడనున్నాయి. 8 దేశాలు పాల్గొనబో యే ఈ టోర్నీని టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించగా గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఓమన్ ఉన్నాయి. గ్రూప్-బీలో బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్థాన్, హాంకాంగ్ ఉన్నాయి. సెప్టెంబర్ 9 నుంచి 19 దాకా గ్రూప్ దశ మ్యాచ్‌లను నిర్వహించనుండగా 20 నుంచి సూప ర్ -4 స్టేజ్ మొదలవుతుం ది. సెప్టెంబరు 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టోర్నీని టీమిండియా ఆరంభిస్తుంది. 19న ఒమన్‌తో తలపడుతుంది. భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో జరిగే అవకాశముంది. 28వ తారీఖున ఫైనల్ జరుగుతుం ది. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉం డటంతో ఈ టోర్నీలో దాయాదులు మూడు సార్లు (ఇరుజట్లు ఫైనల్ చేరకుంటే రెండుసార్లు) ఢీకొనే అవకాశముంది.

# కనకమహా 'లక్ష'



బ్రహ్మాండం బద్దలై.. భూమి పుట్టినప్పుడు పుట్టింది. నాగరికతల్లో మెరిసింది. రాజులు, రాజ్యాల్లో మురిసింది. ఆంగ్లేయుల్ని ఆకట్టుకుంది. ఆధునికులకు ఆభరణంలా మారింది. ఆ దేశం ఈ దేశం అనేం లేదు.. ప్రపంచమంతా మెచ్చింది. ఎప్పటికప్పుడు తనకు తాను విలువను పెంచుకుంటూ.. దూసుకెళుతున్న ఆ లోహం.. 'బంగారం'. ప్రతి ఇంట్లో కనకమహాలక్ష్మిలా 'లక్ష'ణంగా వెలిగిపోతున్న పుత్తడి లక్ష రూపాయల (తులం) మైలురాయిని దాటేసిందిప్పుడు.. బంగారం ఎంత ఖరీదైనదో.. దాని పుట్టుపూర్వోత్తరాలు అంతే విలువైనవి.. ఆసక్తికరమైనవి...కాలానికి స్వర్ణయుగం.. ఐశ్వర్యానికి కనకమహాలక్ష్మి.. కూతురైతే బంగారుతల్లి అని ముచ్చటగా పిలుచుకుంటాం. మొదలైనప్పటి నుంచీ వన్నెతగ్గని లోహం ఏదైనా ఉందంటే అది పుత్తడే!. అందుకే 'బంగారం బంగారమే' అనే రాచమకుట కిరీటం ధరించింది. తరాలు మారినా దాని ధగధగలు తగ్గడం లేదు. బంగారాన్ని వాణిజ్య కోణంలో విశ్లేషిస్తే.. ధరల పెరుగుదలకు సవాలక్ష కారణాలు కనిపిస్తాయి. కరోనా మహమ్మారి, రష్యా- ఉక్రెయిన్, పశ్చిమాసియ వాలో యుద్ధాలు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత లను పెంచాయి. ముందుచూపుతో పలు దేశాల కేంద్ర బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. భండాగారాలను బంగారంతో నింపుకొన్నాయి. మరో పక్క అమెరికా రిజర్వ్ బ్యాంకు వడ్డీ రేట్లను మూడుసార్లు తగ్గించింది. డాలర్ బలపడి, రూపాయి బలహీనమైంది. 'సుంకాల రాయుడు ట్రంప్' వివాదాస్పద వ్యాఖ్యలు, చర్యలు సైతం ప్రపంచ వాణిజ్యాన్ని ఇరకాటంలో పడేశాయి. ఇలాంటి అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి 'అపరంజి' ధరల పెరుగుదలకు ఆజ్యం పోసినట్లయ్యింది. ఇంకేముంది? అసలే బంగారం.. ఆపై నిత్య డిమాండ్.. తులం రూ. లక్ష మైలురాయి దాటేసింది.పడినా.. లేచినా.బంగారు ధరల చరిత్రలోకెళితే.. 1980లో తులం రూ.1300.. మరో పదేళ్లకు రూ.3,200, ఆ తర్వాత 2002లో ఐదు వేలకు చేరింది. అమెరికాలో 2007 నాటి సబ్‌ప్రైమ్ సంక్షోభం ఆర్థిక మాంద్యానికి దారితీసింది. ప్రపంచ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. భారత్‌లో సెన్సెక్స్ అంతకంతకు దిగజారింది. 2008-09లో 38 శాతం స్టాక్‌మార్కెట్ పడింది. పసిడి మాత్రం హఠాత్తుగా24 శాతం పెరిగింది. 2010 దీపావళి వెలుగుల్లో మెరుస్తూ.. రూ.20 వేల మైలురాయిని దాటింది. కొన్నేళ్లకు బంగారం రేటు మళ్లీ పడుతూ వచ్చింది. 2013-15 మధ్య తులం రూ.30 వేల నుంచి ఏకంగా రూ.26 వేలకు వచ్చేసింది. మళ్లీ పుంజుకుంది. 2020లో రూ.40 వేలకు వెళ్లింది. గత పదేళ్లలో సగటున ఏడాదికి రూ.7 వేలు పెరిగిందీ పుత్తడి. ఇంత సంక్షోభంలోనూ సగటు వార్షిక రాబడి గత ఏడాది కాలంలో 35 శాతం, మూడేళ్ల కాలంలో 22 శాతం, ఐదేళ్లలో 18 శాతం, పదేళ్లలో 12 శాతం వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో స్టాక్ మార్కెట్ ఏడాదిలో 25, మూడేళ్లలో 12, ఐదేళ్లలో 16, పదేళ్లలో 12 శాతం రాబడి ఇచ్చింది. అత్యవసర- ఆకస్మిక పరిస్థితుల్లో స్టాక్ మార్కెట్- స్వర్ణం రేటు రేచుక్క- పగటిచుక్కల్లా వ్యతిరేక దిశల్లో కదులుతాయి. కాలం కలవరపెట్టకపోతే కవలపిల్లల్లా కూడబలుక్కుని ముందుకెళతాయి.

# వచ్చే వారం జూలై 28 నుంచి రానున్న ఐపీఓలు కాసుల వర్షం




దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చేసింది. ఈసారి జూలై 28 నుంచి ప్రారంభమయ్యే వారంలో ఏకంగా 14 కొత్త రాబోతున్నాయి. వీటిలో 5 మెయిన్‌బోర్డ్ విభాగం నుంచి వస్తున్నాయి. దీంతో పాటు, ఇప్పటికే మొదలైన 5 లలో కూడా మనీ పెట్టుబడి పెట్టవచ్చు. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం. వచ్చే వారం రానున్న కొత్త ఉమియా మొబైల్ రూ. 24.88 కోట్ల ఇష్యూ జూలై 28న ప్రారంభమై, జూలై 30న ముగుస్తుంది. ఇందులో, షేరుకు రూ. 66 ధరతో 2000 షేర్లలో డబ్బు పెట్టుబడి పెట్టవచ్చు. జూలై 31న షేర్ల కేటాయింపు ఖరారు చేయబడుతుంది. షేర్లను ఆగస్టు 4న లిస్ట్ చేయనున్నారు. రెపోనో ఇది కూడా జూలై 28న ప్రారంభమై, జూలై 30న ముగుస్తుంది. ఈ కంపెనీ రూ.26.68 కోట్లు సేకరించాలనుకుంటోంది. బిడ్డింగ్ ధర బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.91-96. లాట్ సైజు 1200 షేర్లు. ముగిసిన తర్వాత జూలై 31న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 4న షేర్లు లో జాబితా చేయబడతాయి. కేటెక్స్ ఫాబ్రిక్స్‌రూ. 69.81 కోట్ల ఇష్యూ సైజు జూలై 29న ప్రారంభమవుతుంది. జూలై 31 వరకు ఒక్కో షేరుకు రూ. 171-180 ధరల బ్యాండ్‌తో 800 షేర్ల లాట్‌లలో బిడ్‌లు వేయవచ్చు. ఆగస్టు 1న షేర్ల కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న లో షేర్లు తొలిసారిగా ప్రారంభమవుతాయి. ఆదిత్య ఇన్ఫోటెక్ మెయిన్‌బోర్డ్ విభాగంలో రూ. 1300 కోట్ల ఇష్యూ జూలై 29న ప్రారంభమవుతుంది. దీని బిడ్డింగ్ ధర ఒక్కో షేరుకు రూ. 640-675. లాట్ సైజు 22 షేర్లు. జూలై 31న ముగిసిన తర్వాత, ఆగస్టు 1న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న షేర్లు లిస్ట్ కానున్నాయి. లక్ష్మీ ఇండియా ఫైనాన్: ఇది కూడా మెయిన్‌బోర్డ్ సెగ్మెంట్ ఇష్యూ. జూలై 29న ప్రారంభమవుతుంది. ధరల బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 150-158. లాట్ సైజు 94 షేర్లు. ఈ కంపెనీ రూ. 254.26 కోట్లు సేకరించాలనుకుంటోంది. ఈ ఇష్యూ జూలై 31న ముగుస్తుంది. ఆ తర్వాత ఆగస్టు 1న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న షేర్లు లో లిస్ట్ కానున్నాయి. మెయిన్ బోర్డ్ విభాగంలో రూ. 4011.60 కోట్ల మెగా ఇష్యూ జూలై 30న ప్రారంభమవుతుంది. ఆగస్టు 1 వరకు డబ్బు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఆగస్టు 4న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. షేర్లు ఆగస్టు 6న లో ప్రారంభమవుతాయి. ధరల బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 760-800. లాట్ సైజు 18 షేర్లు. టాక్యోన్ నెట్‌వర్క్స్ ఈ కంపెనీ రూ.20.48 కోట్ల నిధులను సేకరించాలని యోచిస్తోంది. ఈ ఇష్యూ జూలై 30న ప్రారంభమవుతుంది. ఒక్కో షేరుకు రూ.51-54 ధరకు బిడ్‌లు వేయవచ్చు. లాట్ సైజు 2000 షేర్లు. ఆగస్టు 1న ముగుస్తుంది. ఆ తర్వాత కేటాయింపు ఆగస్టు 4న ఖరారు చేయబడుతుంది. షేర్లు ఆగస్టు 6న లో లిస్ట్ చేయబడతాయి.

# బిజినెస్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలు




బ్యాంకులు వివిధ రకాల క్రెడిట్ కార్డులు ఇస్తుంటాయి. అయితే, వీటిలో బిజినెస్ క్రెడిట్ కార్డుల పాత్ర చాలా ఎక్కువ. వ్యాపార ఖర్చులను నిర్వహించడానికి, రివార్డ్‌లు సంపాదించడానికి, క్యాష్ ఫ్లోను మెరుగుపరచడానికి, వ్యాపార సంబంధిత ప్రయోజనాలను పొందడానికి బిజినెస్ క్రెడిట్ కార్డులు సహాయపడతాయి. ఈ కార్డులు స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి వ్యక్తులు, ఇంకా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉంటాయి. ఈ ఏడాది మరిన్ని సదుపాయాలతో బిజినెస్ క్రెడిట్ కార్డులను ఆయా బ్యాంకులు సరికొత్త కార్డ్స్ ప్రవేశపెడుతున్నాయి. బిజినెస్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలుఎక్స్‌పెన్స్ ట్రాకింగ్ :ఈ సౌలభ్యం వ్యాపార ఖర్చులను వ్యక్తిగత ఖర్చుల నుండి వేరు చేస్తుంది. టాక్స్ ఫైలింగ్, ఆడిట్‌ను సులభతరం చేస్తుంది. ఆన్‌లైన్ ఎక్స్‌పెన్స్ మేనేజ్‌మెంట్ టూల్స్ :ఉదాహరణకు ద్వారా రియల్-టైం ట్రాకింగ్ అండ్ రిపోర్టింగ్ సౌలభ్యం ఉంటుంది. దీంతోపాటు, బిల్ చెల్లిం పులు, వెండర్ చెల్లింపులను ట్రాక్ చేయడానికి సహాయపడుతుంది. క్యాష్ ఫ్లో మేనేజ్‌మెంట్ :20-55 రోజుల వడ్డీ రహిత క్రెడిట్ పీరియడ్, తక్షణ నగదు ఖర్చు లేకుండా వ్యాపార ఖర్చులను నిర్వహించె ల్లింపులపై 55 రోజుల వడ్డీ రహిత క్రెడిట్‌ను అందిస్తుంది.

అంతేకాకు ఒడాఆప్షన్లు ఉపయోగించుకుని పెద్ద మొత్తంల ోని ట్రాన్సాక్షన్స్ కన్వర్ట్ చేసుకునే వీలుంటుంది.

# రోజుకు 2 రూపాయలే రూ.10 లక్షల బీమా బెస్ట్ ఇన్ఫర్మేషన్




మీకు పోస్టాఫీసు (లో ఖాతా ఉంటే మీకు ఇది ఉపయోగకరమైన వార్త. ఇక్కడ మీరు బ్యాంకింగ్ సేవలే కాకుండా రూ.10 లక్షల వరకు ప్రమాద బీమాను కూడా పొందవచ్చు. అది కూడా చాలా తక్కువ వాయిదాలలో ఈ సౌకర్యాన్ని ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ టాటా ఇన్సూరెన్స్ టాటా హకారంతో ప్రారంభించింది. దీనిని టాటా ఏఐజీ గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ అని పిలుస్తారు. ఈ పథకాన్ని ముఖ్యంగా సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రారంభించారు. తద్వారా వారు చాలా తక్కువ ప్రీమియం చెల్లించిన తరావ్త భద్రతా రక్షణ పొందవచ్చు. ఈ బీమా పథకం ప్రత్యేక లక్షణాలు:బీమా కవర్: ఇండియా పోస్ట్ పేమెంట్స్ రూ.5, రూ.10 లక్షల వరకు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ వార్షిక ప్రీమియం: రూ.339, రూ.699వయోపరిమితి: 18 నుండి 65 సంవత్సరాలుఎవరికి లభిస్తుంది: ఏదైనా ఖాతాదారుడుపాలసీయాక్సిడెంట్ ఇన్సూరెన వ్యవధి: 1 సంవ త్సరంకవర్: ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత వైకల్యం, ఎముకలు విరగడం, కాలిన గాయాలు, మరెన్నో

# సినీ నిర్మాత, హీరోను చెప్పుతో కొట్టిన నటి

బాలీవుడ్ నటుడు, నిర్మాత మాన్ సింగ్‌ను నటి రుచి గుజ్జర్ చెప్పుతో కొట్టింది. 'సో లాంగ్ వ్యాలీ' అనే హిందీ చిత్రాన్ని మాన్ సింగ్ దర్శత్వం వహించడంతో పాటు ఆయనే నిర్మాతగా ఉన్నారు. ఆపై ఇదే చిత్రంలో కీలక పాత్రలో నటించారు. జులై 25న చిత్ర యూనిట్‌తో కలిసి ముంబైలోని సినీపోలిస్ థియేటర్‌కు మాన్ సింగ్ వచ్చారు. ఆ సమయంలో నటి రుచి గుజ్జర్ ఆవేశంతో తనకు చెల్లించాల్సిన డబ్బు ఇవ్వాలంటూ చెప్పుతో కొట్టింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. నిర్మాత, నటుడు మాన్ సింగ్ తనకు రూ. 25 లక్షలు బాకీ ఉన్నాడని రుచి గుజ్జర్ పేర్కొంది. ఆ డబ్బు ఇవ్వాలంటూ అతనిపై చెప్పుతో దాడి చేసింది.



ఈ క్రమంలో చెప్పు దాడి నుంచి తప్పించుకునేందుకు ఆయన ప్రయత్నం చేయగా.. ఆమెను నిలువరించేందుకు చిత్ర సహ నిర్మాత కరణ్ అడ్డుపడ్డాడు. ఆ చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చున్నట్లు చిత్రీకరించబడిని కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. చాలా కాలంగా తనకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకుండా తనను ఇబ్బంది పెడుతున్నాడని మాన్ సింగ్‌పై పోలీసులకు రుచి గుజ్జర్ ఫిర్యాదు చేసింది. మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా చేయాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. నటి రుచి గుజ్జర్ ప్రధానంగా మోడలింగ్, మ్యూజిక్ వీడియోల ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు పొందింది. కొన్ని ప్రైవేట్ వీడియో సాంగ్స్‌లో నటించిన ఆమెకు పాపులారిటీ వచ్చింది. 2023 మిస్ హర్యానాగా నిలిచిన ఈ బ్యూటీ ఈ ఏడాది మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోతో కూడిన నెక్లెస్ ధరించి అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది.



# రిలీజ్‌కి ముందే రికార్డులు క్రియేట్ చేస్తున్న కింగ్‌డమ్.. 24 గంటలు కాకముందే

రౌడీ హీరో విజయ్ దేవరకొండని వరుస ఫ్లాపులు పలకరిస్తున్నా కూడా ఆయన క్రేజ్ తగ్గడం లేదు. విజయ్ దేవరకొండ సినిమా రిలీజ్ అవుతుంది అంటే ఫ్యాన్స్ ఆ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. తాజాగా విజయ్ హీరోగా 'కింగ్‌డమ్' అనే చిత్రం రూపొందింది.. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించాడే. ఈ చిత్రం జూలై 31న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్ కార్యక్రమాలని వేగవంతం చేసింది. ఇప్పటికే కింగ్‌డమ్ బాయ్స్ అంటూ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో పాటు విజయ్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా కలిసి ఒక పాడ్ కాస్ట్‌ని విడుదల చేయగా, అది అందరిని అలరించింది. మరోవైపు నేడు తిరుపతిలో ట్రైలర్ లాంచ్ వేడుక ప్లాన్ చేశారు. ఇక ప్రీ రిలీజ్ వేడుకని హైదరాబాద్‌లో జూలై 28న నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. మేకర్స్ సినిమాపై మంచి హైప్ తెస్తున్నారు. జూలై 30న యుఎస్‌లో ప్రీమియర్ షోలు జరగనుండగా, బుకింగ్స్ ఓపెన్ చేసిన 24 గంటల్లోనే పదివేల టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ విషయాన్ని చిత్రబృందమే అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేసింది. కింగ్‌డమ్ క్రేజ్ చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. హిందీలో 'సామ్రాజ్య' అనే టైటిల్‌తో ఈ చిత్రం విడుదల కానుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు %ఖ/ూ% సర్టిఫికెట్ ఇచ్చింది. మూవీ చూసిన బోర్డు సభ్యులు "సినిమా అదిరిపోయిందంటూ" ప్రశంసలు కురిపించారట. విజయ్ దేవరకొండ %-% గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ యాక్షన్ డ్రామా ఈ ఏడాది టాలీవుడ్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలవబోతోందని అభిమానులు నమ్మకంగా ఎదురుచూస్తున్నారు. కాగా, విజయ్ గతంలో 'ఫ్యామిలీ మ్యాన్' తరహా పాత్రలు చేయగా, ఇప్పుడు కొంత గ్యాప్ తీసుకుని, మళ్లీ యాక్షన్ ఫుల్ అవతార్‌లో 'కింగ్‌డమ్' తో స్క్రీన్‌పై సందడి చేయబోతున్నాడు. 'మళ్ళీ రావా', 'జెర్సీ' లాంటి క్లాసిక్స్ రూపొందించిన గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాను ఎవరు ఊహించని విధంగా యాక్షన్ ఎంటర్టైనర్ గా తీర్చిదిద్దారు.




# 'ఖైదీ 2' తర్వాత రజినీ సర్‌తో మరో సినిమా చేస్తాను : లోకేష్ కనగరాజ్

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు. 'కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. "కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు" అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.



# వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్‌గా మారిన మాళవిక

మాళవిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాళవిక మోహనన్ 7 ఆగస్టు 1992న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి యుకె మోహనన్ బాలీవుడ్ చిత్రాలకు ప్రసిద్ధ సినిమాటోగ్రాఫర్. తల్లి వీణా మోహనన్. ఆమె ప్రస్తుతం తన స్వస్థలమైన కేరళ బియ్యూర్‌లో తన కుటుంబంతో నివసిస్తుంది. మాళవిక మోహనన్ హీరోయిన్ గా రాణిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 2013 సంవత్సరంలో "బట్టం బోలే" చిత్రంతో మలయాళ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన పెట్టా చిత్రంలో నటించి తమిళ అభిమానుల దృష్టిని ఆకర్షించిన నటి మాళవిక మోహనన్. ఆ తర్వాత నటుడు విజయ్ సరసన లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో మాస్టర్ సినిమాలో నటించి అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. రీసెంట్ గా దర్శకుడు బి. రంజిత్ దర్శకత్వంలో విక్రమ్ నటించిన "తంగళన్"లో మాళవిక మోహనన్ కీలక పాత్ర పోషించింది. మాళవిక ఈ సినిమాలో డిఫరెంట్ క్యారెక్టర్ చేసి మెప్పించింది. ఇక ఇప్పుడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ సినిమాతో ఈ అమ్మడు టాలీవుడ్ కు పరిచయం కానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈ బ్యూటీ రాణిస్తుందేమో చూడాలి. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ ల మారింది. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ అవతార్ లో సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# మిరాయ్ ఫస్ట్ సింగిల్ వచ్చేసింది.. వైబ్ ఉంది బేబీ




హనుమాన్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత తేజ సజ్జ నటిస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రితికా నాయక్ హీరోయిన్. సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 8 భాషల్లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ని విడుదల చేశారు మేకర్స్. 'వైబ్ ఉంది బేబీ' అంటూ సాగే ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ అందించగా, అర్మాన్ మాలిక్ ఆలపించారు. తేజ సజ్జా అదిరిపోయే స్టెప్పులేసి ఆకట్టుకున్నాడు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613